I LOVE READING

# ధరలు ఎందుకు పెరుగుతాయి?

గీత ధర్మరాజన్
బొమ్మలు వేసినవారు శుద్ధోసత్త్వ బోసు



కథ ప్రచురించిన 300m థింక్ బుక్ నుంచి

## కారణం 1


గత ఏడాది, మీరు కిలో బియ్యం 10 రూపాయలకు కొన్నారు. ఈ ఏడాది ప్రతి కిలోకి 15 రూపాయలు ఇవ్వాల్సివస్తోంది. అన్ని వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి!

ఆర్థికవేత్తలు దీనినే 'ద్రవ్యోల్బణం' అంటారు.

ధరలు ఎందుకు పెరుగుతాయి అని మీకు ఆశ్చర్యంగా ఉందా?

దానికి గల మూడు కారణాలు ఇక్కడ సరళంగా వివరించబడ్డాయి.

మీ గ్రామంలో గత ఏడాది 100 కిలోల ధాన్యం పండాయి. ప్రతి రైతుకు 1000 రూపాయలు లాభం వచ్చింది.





ఈ ఏడాది నలుగురు రైతులు, “గత
సంవత్సరంలో మేం చాలా కష్టపడ్డాం.
ఇంటికి వెళ్లి పిల్లల్ని కూడా
చూసుకోలేదు! ఈ ఏడాది తక్కువ
లాభం వచ్చినా ఫర్వాలేదు, తక్కువ
కష్టపడతాం"అన్నారు.

కాబట్టి, రైతులంతా కలిసి
పండించిన ధాన్యం 80 కిలోలే
అయింది.

అందువల్ల మార్కెట్ లోకి
తక్కువ బియ్యం
వచ్చాయి... కాబట్టి రేటు
పెరిగింది.



## కారణం 2



మీ గ్రామంలోని అన్ని కుటుంబాలకు
కలిపి ప్రతి సంవత్సరం 100 కిలోల
బియ్యం అవసరం.

ప్రతి ఒక్కరికీ తగినంత
బియ్యం ఉంటాయి.



ఈ ఏడాది, మీ గ్రామానికి
ఇంకా ఎక్కువ బియ్యం
కావాలి, ఎందుకంటే
మూడు పెళ్లిళ్ళు
జరిగాయి.





షాపు యజమాని, “డిమాండ్
పెరిగింది కాబట్టి, బియ్యానికి
ఎక్కువ డబ్బు అడుగుతాను!”
అని ఆలోచిస్తాడు. దానివల్ల...
ధర పెరుగుతుంది.

**కారణం 3**

మీ గ్రామంలో 30 కుటుంబాలు ఉన్నాయి.







ఈ ఏడాది కొత్తగా మూడు కుటుంబాలు మీ గ్రామంలో
నివసించడానికి వచ్చాయి. వాళ్ళు ధనవంతులు.
వాళ్ళు ఎక్కువ ధర చెల్లించడానికి సిద్ధంగా
ఉన్నారని, ఈ షాపు యజమానులు ఆలోచిస్తారు.
షాపుల యజమాన్లు, "మేము వాళ్ళ దగ్గర ఎక్కువగా
ఎందుకు వసూలు చేయకూడదు?" అని భావిస్తారు.
దానివల్ల ధరలు పెరుగుతాయి.

గీత ధర్మరాజన్ తమిళనాడులోని, తంజావురు జిల్లాకు చెందినవారు. బాలల సాహిత్యం రాసే రచయిత్రి. 1988లో కథను ప్రారంభించారు. ఆమె ఎన్నో అవార్డులు గెల్చుకున్నారు. సాహిత్యం, విద్యారంగాల్లో ఆమె చేస్తున్న కృషికి పద్మశ్రీ పురస్కారం దక్కింది.

శుద్ధోసత్త్వ బసు పేరొందిన చిత్రకారులు, టెలివిజన్ కోసం యానిమేషన్ చిత్రాలు చేస్తారు.

# KATHA

కథ అనేది లాభాపేక్ష లేని అంతర్జాతీయ సంస్థ (www.katha.org). ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్నీ నేర్పించడానికి 1988 నుంచి నిరంతరాయంగా పనిచేస్తోంది. మా 30 ఏళ్ల అనుభవంలో పేదరికంలో ఉన్న పిల్లలకు విద్యను అందించాం, వారి కోసం పుస్తకాల్ని ప్రచురించాం.

"భారత కీర్తి కిరీటంలో ఒక విద్యారత్నం.'' – **నయోయూకీ షినోహరా, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, ఐఎంఎఫ్**

"ప్రపంచవ్యాప్తంగా కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న పట్టణాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు చేపట్టాలనుకునే వాళ్లకు కథ ఒక ప్రామాణికమైన ఉదాహరణ." **-చార్లెస్ లాండ్రీ, ది ఆర్ట్ ఆఫ్ సిటీ మేకింగ్**

"పిల్లల విషయంలో నిజంగానే మంచి దృక్పథంతో కథ పనిచేస్తోంది. అందుకే అది... పిల్లల కోసం అందమైన బొమ్మల పుస్తకాలు తయారు చేస్తోంది." **– టైమ్ ఔట్**

పిల్లలే సమాజంలో మార్పు తీసుకొస్తారు, అది స్థిరమైంది, నిజమైంది, పిల్లలు తమ పుస్తకాల్లో ఉన్నది ఉన్నట్టు చేస్తారు అన్న ఆలోచనే కథ పనిచేసే తీరును నడిపిస్తోంది" **– పేపర్ టైగర్స్**

ఈ ఎడిషన్ మొదటగా 2021లో ప్రచురించబడింది.
కాపీరైట్ కథ © 2021
అనువాదం కాపీరైట్ © కథ
ఫోటోల కాపీరైట్ © వికీ మీడియా కామన్స్
"ఎ3, సర్వోదయ ఎన్ క్లేవ్, శ్రీ అరబిందో మార్గ్,
న్యూ ఢిల్లీ 110017"
ఫోన్: 91-11 4141 6600 . 4141 6610
ఈమెయిల్: editors@katha.org, వెబ్ సైట్: www.katha.org
ISBN 978-93-82454-65-6

**మా లక్ష్యం:** ప్రతి చిన్నారి బాగా చదువుకోవాలి, అది సరదాగా సాగాలి!

లాభాపేక్ష లేని సంస్థగా 1988లో కథ ప్రారంభమైంది. ఇది ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్ని నేర్పించడానికి నిరంతరాయంగా పనిచేస్తోంది. పుస్తకాలు చదివేటప్పుడు చిన్నారులు, పెద్దవాళ్ళు పొందే ఆనందాన్ని మరింత పెంచేందుకే అంకితమైంది.
పేదరికంలో ఉన్న 1,00,000పైగా చిన్నారులతో కలసి పనిచేస్తోంది. నాణ్యమైన పుస్తకాలను అందిస్తూ, మధ్యమధ్యలో సూచనలు చేస్తూ వాళ్ళు చదవే స్థాయి మంచి ప్రమాణాలు అందుకునేలా చేస్తున్నారు.

సర్వ హక్కులు మావే. ప్రచురణకర్తల రాతపూర్వక అనుమతి లేకుండా ఈ పుస్తకంలో ఏ భాగాన్ని తిరిగి ప్రచురించకూడదు లేదా ఏ రూపంలోనైనా ఉపయోగంచకూడదు.
ఈ పుస్తకాల అమ్మకం ద్వారా వచ్చే మొత్తంలో 10 శాతం పేద పిల్లల చదువు కోసం కేటాయించి, వాళ్ళ జీవితాలను తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాం.





'ఐ లవ్ రీడింగ్' లైబ్రెరీ ఒక అరుదైన పుస్తకాల సమూహం. కొత్తవాళ్ళు కూడా సరళంగా చదువుకునేలా ఉంటాయి. పిల్లలు అర్థం చేసుకునే స్థాయికి తగినట్టుగా నాణ్యమైన కథలు, పద్యాలు, ఆకర్షణీయమైన డిజైన్లతో వీటిని రూపొందిస్తున్నారు . ఇది భారతదేశపు మరియు ప్రపంచవ్యాప్తంగాను ఉన్న అత్యుత్తమ సాహిత్యం, చిత్రకళానైపుణ్యాల సంగమం. గీత ధర్మరాజన్ రూపొందించిన కథల ద్వారా బోధించే పద్ధతి ఈ పుస్తకాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఇది అరుదైన బోధనా పద్ధతి, ఇందులో అప్పుడే చదవడం ప్రారంభించిన చిన్నారులు దానిని అస్వాదించటం పాటు, వాళ్ళను పెద్ద ఆలోచనలతో కూడిన ఆసక్తికరమైన ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. TA-DAA!
('థింక్, ఆస్క్, డిస్కస్, యాక్ట్, ఎచీవ్' - ఆలోచించు, అడుగు, చర్చించు, ఆచరించు, సాధించు)
కథాస్ హోలిస్టిక్ ఎర్లీ లెర్నింగ్ (KHEL!) ల్యాబ్ లో ప్రభుత్వ, లాభాపేక్ష లేని మరియు ప్రైవేట్ స్కూల్ టీచర్ల కోసం వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నారు. ఇవి ఎఫ్ టూ ఎఫ్(ఫేస్ టూ ఫేస్) వర్క్ షాప్ లు. ఆన్ లైన్ లో నిర్వహింపబడే ఈ సెషన్లు పూర్తి చేసిన టీచర్లు, స్కూల్ అడ్మినిస్ట్రేటర్లు, వాలంటీర్లకు "రీడింగ్ టీచర్స్ సర్టిఫికెట్" ఇస్తారు.
మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: 300m@katha.org

## ఇవన్నీ ఐఎల్ఆర్ పుస్తకాలు

సరదాగా, ఉత్సాహంగా చదవండి

గ్రీన్ సిరీస్ లో





























**FOR OUR BOOKS**

www.books.katha.org

"[కథ]... భారతదేశ ప్రచురణ రంగ చరిత్రలో ప్రత్యేకమైన అరుదైన మలుపు."

**-ది ఐకానిక్ ది ఎకనమిక్ టైమ్స్**

బాలల కోసం
కథ పుస్తకం
ISBN 978-93-88284-81-3
9 789388 284813
www.katha.org
₹ xxx